A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 126 శుక్రవారం నవంబర్ 24- 2023 పేజీలు 4. వేల :4 /

## ఎన్నికల వేళ కేంద్రం

# మరో బిగ్ ప్లాన్.. !

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 23:
ఏపీలో తూర్పు కాపుల ప్రస్తావన రాగానే వెంటనే గుర్తుకొచ్చే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఈ ప్రాంతంలోని మూడు ఉమ్మడి జిల్లాలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో ఎక్కువగా తూర్పు కాపుల సామాజిక వర్గ ప్రభావం కనిపిస్తుంది. అలాగే ఇక్కడి వెనుకబాటు తనం కారణంగా ఇతర ప్రాంతాలకు వలసపోయిన తూర్పు కాపుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అయితే కాపులతో పోలిస్తే వీరిలో ఉన్న వెనుకబాటు తనం కారణంగా వీరిని గతంలో ప్రభుత్వాలు బీసీల జాబితాలో చేర్చాయి. కానీ ఉత్తరాంధ్రలో ఉంటున్న తూర్పు కాపులకు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయి. 2014 ముందు వరకూ ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులకు కూడా కేంద్ర ప్రభుత్వ ఓబీసీ రిజర్వేషన్ ఫలాలు దక్కేవి. కానీ 2014లో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఈ ప్రయోజనం కేవలం ఉత్తరాంధ్రకే పరిమితం అయింది. విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్ ఇవ్వాలని మిగతా ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని జాతీయ బీసీ కమిషన్ కు అప్పగించింది. జాతీయ బీసీ కమిషన్ అధ్యయనం తర్వాత ఇప్పుడు తూర్పు కాపులందరినీ ఓబీసీ జాబితాలో చేరుస్తూ సిఫార్సు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నిన్న వెల్లడించారు. జాతీయ బీసీ కమిషన్ కేంద్రానికి ఈ మేరకు సిఫార్సు చేస్తే తూర్పు కాపులకు ఇక ఓబీసీ జాబితాలో చోటు దక్కినట్లేనని ఆయన తెలిపారు. దీంతో ఏపీలో లక్షల సంఖ్యలో ఉన్న తూర్పు కాపులకు ఇది గుడ్ న్యూస్ కాబోతోంది.
ఏపీలో ఇప్పటికే జనసేనతో పొత్తులో ఉన్న బీజేపీ తెలంగాణ ఎన్నికల తర్వాత టీడీపీతోనూ పొత్తు పెట్టుకోవచ్చని భావిస్తున్నారు. అలాగే టీడీపీకి ఉత్తరాంధ్రలో ఉన్న తూర్పు కాపుల్లో మంచి పట్టు ఉంది. అలాగే జనసేనకు కాపుల్లో పట్టు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారిని తమవైపు పూర్తిగా తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసలే కుల రాజకీయాలు ఎన్నికల్ని శాసించే రాష్ట్రం కావడంతో జాతీయ బీసీ కమిషన్ ద్వారా బీజేపీ ఈ కసరత్తు పూర్తి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో ఉత్తరాంధ్రతో పాటు మిగతా ప్రాంతాల్లోనూ తూర్పు కాపులు కూడా ఈ కూటమికి అండగా నిలిచే అవకాశాలున్నాయి.





## 27 నుంచి నారా లోకేష్ ‘యువగళం’ పునఃప్రారంభం.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 23:
స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ పరిణామాల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిచిపోయిన నారా లోకేశ్ ‘యువగళం’ పాదయాత్ర ఈ నెల 27న పునఃప్రారంభం కానుంది. 27న రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ పట్టణ, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా అనకాపల్లి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కొన్ని నియోజకవర్గాల మీదుగా విశాఖపట్నం చేరుకున్నాక అక్కడ పాదయాత్రను ముగించనున్నారు.

## ఈ నెల 28న కర్నూలు జిల్లాకు సీఎం జగన్.



ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 23:
ఈనెల 28న కర్నూలు జిల్లాలో సీఎం జగన్ పర్యటించనున్నారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని ఓర్వకల్లు మండలంలో జగనన్న విద్యా దీవెన ఆర్థిక సహాయం నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులుతెలిపారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మరోవైపు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.

## చంద్రబాబు బెయిల్ విషయంలో న్యాయవ్యవస్థ వివాదంలో చిక్కుకున్నదా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 23:
చంద్రబాబుకు హైకోర్టు పూర్తిస్థాయి బెయిల్ ఇచ్చిన నేపథ్యంలో న్యాయవ్యవస్థ వివాదంలో చిక్కుకున్నదా ? తాజా పరిణామాలను చూస్తుంటే అందరిలోను ఇదే అనుమానాలు పెరిగిపోతున్నాయి. హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం తీవ్రస్థాయిలో అభ్యంతరాలు చెబుతోంది. బెయిల్ ఇచ్చే విషయంలో హైకోర్టు తన పరిదిని దాటి వ్యవహరించిందని అడిషినల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ఆక్షేపించారు. హైకోర్టు తీర్పును చాలెంజ్ చేస్తు ప్రభుత్వం తరపున పొన్నవోలు సుప్రింకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేశారు. ఈ సందర్భంగా పొన్నవోలు మాట్లాడుతు హైకోర్టు తన పరిధి దాటి వ్యవహరించిందనటంలో సందేహంలేదన్నారు. బెయిల్ ఇచ్చే విషయంలో సుప్రింకోర్టు నిర్దేశించిన కొలమానాలను హైకోర్టు అతిక్రమించిందన్నారు. కేసు లోతుల్లోకి వెళ్ళటంలేదని జడ్జి చెబుతునే మళ్ళీ చంద్రబాబుకు క్లీన్ చిట్ ఇచ్చే ప్రయత్నంచేసినట్లు ఆరోపించారు. ట్రయల్ కోర్టును ప్రభావితం చేసేలా హైకోర్టు తీరుందని మండిపడ్డారు. బెయిల్ ఇవ్వాలా వద్దా అని మాత్రమే నిర్ణయం తీసుకోవాల్సిన జడ్జి కేసులో మినీ ట్రయల్ నిర్వహించినట్లు ఆరోపించారు.
కేసు విచారణ ఏసీబీ కోర్టులో జరుగుతుండగా హైకోర్టు మినీట్రయల్ చేయకూడదని చెప్పారు. బెయిల్ ఇచ్చే విషయంలో జడ్జి మాట్లాడుతు చంద్రబాబుకు క్లీన్ చిట్ ఇవ్వటం ఏమిటని తీవ్రంగా ఆక్షేపించారు. పైగా 39 పేజీల తీర్పే క్లీన్ చిట్ ఇచ్చారనేందుకు నిదర్శనమన్నారు. స్కిల్ స్కామ్ లో దుర్వినియోగమైన నిధులు కోట్ల రూపాయలు టీడీపీ ఖాతాల్లోకి జమైనట్లు తాము ఆధారాలను చూపించినా జడ్జి అసలు పట్టించుకోలేదన్నారు. హైకోర్టు తీర్పు పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉందని అభ్యంతరం వ్యక్తంచేశారు.
పొన్నవోలు మాట్లాడిన తీరు, స్పెషల్ లీవ్ పిటీషన్లో ప్రస్తావించిన అభ్యంతరాలను చూస్తే హైకోర్టు జడ్జిపై ప్రభుత్వం ఆరోపణలు చేసినట్లే అనిపిస్తోంది. చంద్రబాబుకు బెయిల్ ఇవ్వటం ఒక తప్పయితే ఆ సందర్భంగా జడ్జి చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. కేసు మెరిట్స్ జోలికి తాను వెళ్ళటంలేదని ఒకవైపు జడ్జి చెబుతునే మరోవైపు స్కామ్ లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారనేందుకు ఆధారాలు లేవని, టీడీపీ ఖాతాలో డబ్బు పడిందనేందుకు సాక్ష్యాలు లేవని, ఆధారాలను చూపించటంలో సీఐడీ ఫెయిలైందని క్లీన్ చిట్ ఇవ్వటంలో అర్ధమేంటని ప్రభుత్వం నిలదీస్తోంది. మొత్తంమీద చంద్రబాబుకు బెయిల్ ఇవ్వటంతో మరోసారి న్యాయవ్యవస్థ వివాదంలో కూరుకుపోయిందనే చెప్పాలి.



## ఆర్టీసీ ఉద్యోగులకు జగన్ సర్కార్ గుడ్ న్యూస్



### -ప్రమోషన్లపై భారీ ఊరట..!

ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం తర్వాత ప్రమోషన్లపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ కీలక ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆర్టీసీలో విలీనం నేపథ్యంలో ఉద్యోగులకు ప్రమోషన్ల విషయంలో ప్రభుత్వ తాజా అర్హతలు, నిబంధనలు వర్తింపచేస్తే వారికి అన్యాయం జరుగుతుందన్న విషయంపై జరుగుతున్న చర్చకు దీంతో తెరపడింది. పాదయాత్రలో ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వైఎస్ జగన్.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ ఆర్టీసీని సర్కార్ లో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు గతంలో పొందిన పలు ప్రయోజనాలు దూరమయ్యాయి. ఇదే క్రమంలో గతంలో నిర్ణయించిన విద్యార్హతల ప్రకారం ఇప్పుడు ప్రమోషన్లు కూడా లభించే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఉద్యోగులు తమకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ విషయంపై పరిశీలన జరిపిన ప్రభుత్వం.. ఆర్టీసి(పిటిడి) ఉద్యోగులకు పాత విద్యార్హతల ప్రకారం పదోన్నతులుఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులకు ఇకపై ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల్లో ఉన్న విద్యార్హతల ప్రకారం కాకుండా గతంలో ఆర్టీసీ కార్పోరేషన్ లో ఉన్నప్పుడు నిర్ణయించిన విద్యార్హతల ప్రకారమే ప్రమోషన్లు లభించనున్నాయి. విలీనానికి ముందున్న నిబంధనల మేరకు ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం వల్ల పదవ తరగతి లోపు విద్యార్హతలు ఉన్నవారికి ప్రమోషన్లతో పాటు ఏఏయస్ ఇంక్రిమెంట్లలో ఉద్యోగులకు ప్రయోజనం కలుగబోతోంది. గతంలో ఏపీజేఏసీ ఆధ్వర్యంలో 92 రోజుల పాటు సాగిన ఉద్యమంలో పెట్టిన డిమాండ్ల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో 31-12-2019 లోపు ఆర్టీసీ విలీనం నాటికి ముందున్న 50 వేల మందికి రిటైర్డ్ అయ్యే వరకు పాత నిబంధనల విద్యార్హతల మేరకే పదోన్నతులు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

### సుప్రీంకోర్టు మొట్టమొదటి మహిళా జడ్జి

## ఫాతిమా బీవీ కన్నుమూత



భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చరిత్రలో మొట్టమొదటి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ కన్నుమూశారు. కేరళలోని కొల్లాంలో ఆమె ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఫాతిమా బీవీ వయసు 96 సంవత్సరాలు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొన్నిరోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సుప్రీంకోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశాక కేరళలోని పత్తంనతిట్టలో నివాసం ఉంటున్నారు. ఫాతిమా బీవీ సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి మాత్రమే కాదు, జాతీయ మానవ హక్కుల కమిషన్ మొట్టమొదటి చైర్ పర్సన్ కూడా. అంతేకాదు, ముస్లిం వర్గం నుంచి గవర్నర్ గా నియమితురాలైన తొలి మహిళ కూడా ఆమే. జస్టిస్ ఫాతిమా బీవీ గతంలో తమిళనాడుకు గవర్నర్ గా వ్యవహరించారు. దేశ న్యాయ వ్యవస్థల్లో వివిధ స్థాయిల్లో పనిచేసిన ఫాతిమా బీవీ 1989లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1992లో పదవీ విరమణ చేశారు. అంతకుముందు ఆమె ఇన్ కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రైబ్యునలర్ లో జ్యుడిషియల్ మెంబర్ గానూ వ్యవహరించారు

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండి రఫీ డిమాండ్ . గురువారం నంద్యాల పట్టణంలో ఏపీటీఎఫ్ కార్యాలయంలో పట్టణ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో 6లక్షల పైగా నిరుద్యోగులు బిఈడి, టిటిసి పూర్తి చేసి కోచింగ్ సెంటర్లో సంవత్సరాలుగా కాలం వెలగక్కుతున్నారని ఎప్పుడూ నోటిఫికేషన్ వస్తుందా అని ఎదురు చూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం నిరాశే మిగిల్చిందని కనీసం ఇప్పుడైన ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అని ఎద్దేవా చేశారు. ఖాళీలతో సంబంధం లేకుండా విద్యశాఖ మంత్రి మాత్రం నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంటులో చెప్పిన లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో 40వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని. ఇప్పటికే రాష్ట్రంలో 8వేలకు పైగా ఏకోపాద్యాయ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. 1.88 లక్షల ఉ పాధ్యాయులు ఉండాల్సిన చోట ఇప్పుడు కేవలం 1.69మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. జనవరిలో వేలాది మంది ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నరని తెలిపారు. రేషనలైజేషన్ పేరుతో 10వేలు ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని, తెలుగు మిడియం తీసివేసి మరో 15వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని తెలిపారు. నూతన విద్యా విధానం 2020 పేరుతో 5వేల పాఠశాలలు మూసివేసిందని ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులు పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే




వెంటనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ పై ప్రకటన విడుదల చేయకపోతే నిరుద్యోగులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షాహిద్,వినోద్, నాయకులు రవితేజ రంగా తదితరులు పాల్గొన్నారు

# 48 గంటల ప్రజా గర్జన దీక్షను జయప్రదం చేయండీ.

**-పాణ్యం మండలంలోని 30 సమస్యలపై దీక్ష.!**

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 23:
పాణ్యం మండలంలోని ప్రజా సమస్యలపై సమరభేరి మ్రోగిస్తూ , మండలంలోని 30 ప్రజా సమస్యలపై డిశంబర్ 4,5 తేదీలలో పాణ్యం బస్టాండులో 48గంటల ప్రజా దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం వెంకటాద్రి , సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ లు తెలిపారు.
గురువారం నాడు పాణ్యంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ప్రజా సంఘాల నేతలు సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం వెంకటాద్రి , సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ లు మాట్లాడుతూ...
పాణ్యం మండలంలో దశాబ్దాలుగా మూతబడిన నూలుమిల్లు , ప్రారంభానికి నోచుకోని స్టీల్ ప్లాంటు పరిశ్రమలను తెరవాలన్నారు.
ఈ పరిశ్రమలు తెరవడం ద్వారా వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందనీ , నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు చూడొచ్చన్నారు.
పిన్నాపురం గ్రామ ప్రజలకు పునరావాసం క్రింద పక్కా ఇంటి నిర్మాణాలు చేపట్టి , సోలార్ లో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.
పాణ్యం మండలంలో చాలా మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు , సొంత ఇల్లు లేవనీ , పాణ్యం మండలంలో ప్రతి పేద , నిరుపేద కుటుంబానికి మూడు సెంట్లు స్థలం ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించాలని వారు కోరారు.
పాణ్యంలో ప్రయాణీకుల సౌకర్యార్థం నూతన బస్టాండును అన్ని సదుపాయాలతో ఏర్పాటు



చేయాలన్నారు. తదితర పాణ్యం మండల 30 సమస్యలపై డిశంబర్ 4,5 తేదీలలో పాణ్యం వేదికగా బస్టాండులో ప్రజా గర్జన దీక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు.
ఈ సమావేశంలో వాల్మీకీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయుడు , నేతలు దేవరకొండ శ్రీనివాసులు , తమ్మరాజుపల్లె మహేంద్ర నాయుడు , పేరపోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ స్కూల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
బనగానపల్లే పట్టణంలోని నడిబొడ్డులో గల ఉర్దూ స్కూల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నాయకులు విఫలమయ్యారని అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గురువర్ధన్ ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలోని ఉర్దూ స్కూల్ లో నాడు నేడు పనులు నిధులు మంజూరు కాకపోవడం వల్ల సగం మధ్యలో నిలిపి వేశారు. దాని వలన అక్కడికి వచ్చిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేకాక స్కూల్ స్థలంలో కొందరు ఆక్రమణ దారులు ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్న అధికారులు కళ్ళుండి గుడ్డివారు వలే నటిస్తున్నారని వారున్నారు ఇదే విషయాన్ని స్థానిక నాయకులకు అధికారులకు పలు మార్లు విన్నవించుకున్న స్పందించకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనంగా వుందన్నారు నాయకుల అండదండలు వుంటే చాలు ఎలాంటి ప్రభుత్వ భూములనైనా ఆక్రమించుకొవచ్చన్న చందంగా వుందన్నారు. అధికారులకు నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిలిచి పోయిన నాడు నేడు పనులకు నిధులు మంజూరు చేసి పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే ఆక్రమణకు గురైన స్థలాన్ని కాపాడాలని లేని పక్షంలో ఎఐఆర్ యస్ ఓ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.






# సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం పేదల జీవితాలకు భరోసా.

**-ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తున్నదని నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక కార్యాలయంలో నంద్యాల నియోజకవర్గంలోని ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 3లక్షల 10వేల రూపాయల విలువైన చెక్కులను వారు అందజేశారు.
ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తున్నామని, అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద రాని రోగాలకు సీఎంఆర్ ద్వారా చికిత్స అందించడానికి అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి కి నంద్యాల నియోజకవర్గం లబ్ధి దారుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటి నంద్యాల నియోజకవర్గంలో సీఎంఆర్ ద్వారా 6 కోట్ల 1లక్ష,54 వేల రూపాయలు విలువైన ఆర్థిక సహాయాన్ని పొందారని, అదేవిధంగా ఎల్ఓసీ 10లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు పొందడం జరిగిందని తెలిపారు. నంద్యాల నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికి మొత్తం 6కోట్ల 14 లక్షల 64 వేల రూపాయలు సీఎంఆర్ ద్వారా లబ్ధి పొందడం జరిగిందని పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితాపై తప్పుడు ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

నంద్యాల ,నవంబర్ 23:
ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు, తొలగింపు మరియు సవరణలకు సంబంధించి ఫార్మ్-6, 7, 8 దరఖాస్తుల విషయమై తప్పుడు ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై సెక్షన్ 31, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టామని... ఇందుకు సంబంధించి క్లైమ్ అండ్ అబ్జెక్షన్లలో తప్పుడు ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయి విచారణలో "తప్పుడు ఫిర్యాదులు" అని తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం ఒక సంవత్సరకాలం పాటు జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా కూడ విధించవచ్చని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు మరియు ఇతరులు ఈ విషయాన్ని గుర్తెరిగి నడుచుకోవాల్సిందిగా... తప్పుడు ఫిర్యాదులు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద అర్హులైన 428 మంది జంటలకు రూ 3,59,10,000 జమ.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్రప్రగతి నంద్యాల, నవంబర్ 23:
జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద జిల్లాలో నాల్గవ విడతలో అర్హులైన 428 మంది జంటలకు 3,59,10,000 రూపాయలు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద జులై - సెప్టెంబర్ 2003 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,511 మంది అర్హులైన జంటలకు 81.64 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసారు. నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మైనార్టీ ప్రభుత్వ సలహా దారుడు హాబీబుల్లా, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద నంద్యాల జిల్లాలో నాల్గవ విడతలో అర్హులైన 428 మంది జంటలకు 3,59,10,000 రూపాయలు జమ చేశామన్నారు. జిల్లాలో గత మూడు విడతలలో 1674 మంది లబ్ధిదారులకు 13,92,00,000 రూపాయలు జమ చేశామన్నారు.
ఈ విడతలో జులై - సెప్టెంబర్ 2003 త్రైమాసికంలో పెళ్లి చేసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 71 మంది జంటలకు రు. 63,20,000/-లు బనగానపల్లిలో 80 మంది జంటలకు రు. 66,40,000/-లు, నందికొట్కూర్ లో 61 మంది జంటలకు రు. 53,00,000/-లు, డోన్ లో 61 మంది జంటలకు రు. 46,50,000/-లు, నంద్యాలలో 67 మంది జంటలకు రు. 58,80,000/-లు, పాణ్యంలో 26 మంది జంటలకు రు. 19,45,000/-లు, శ్రీశైలంలో 62 మంది జంటలకు రు. 51,75,000/-లు వెరసి మొత్తం 428 మంది లబ్ధిదారులకు 3,59,10,000 రూపాయలు పెళ్లికూతుర్ల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.
ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి మాట్లాడుతూ జూలై - సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న జంటలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాది తోఫా కింద రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ



చేశారన్నారు.
ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల గురించి ఆలోచించే వ్యక్తి అని... ఈ మధ్యకాలంలో పెళ్లి అనేది ఎంతో కష్టతరమైన సందర్భంలో ప్రభుత్వం పేదల పెళ్లిళ్లకు పెద్ద పీట వేసి ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయం అన్నారు. వధూవరులు ఇద్దరికీ టెన్త్ క్లాస్ ఉత్తీర్ణత తో పాటు అమ్మాయి వయసు 18 ఏళ్ళు, అబ్బాయి వయసు 21 సంవత్సరాలు దాటి ఉండాలన్న నిబంధనతో బాల్య వివాహాలను కూడా నియంత్రించవచ్చున్నారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాది తోఫాల కింద పేద జంటలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. పెళ్లిళ్లు చేసేందుకు పేదలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా ఉండి ఆర్థిక సహాయం అందించడం పట్ల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.
అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ తదితర అతిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి.

## -అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
అంగన్వాడీల కనీస వేతనం పెంచాలి గ్రాడ్యుటీ అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 8వ తేదీ నుండి నిరవధికంగా జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం కార్మిక సంఘాలు సిఐటియు, ఏఐటీయూసీ, ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి, ఏసురత్నం ఏ, నాగరాజు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ శ్రీనివాసులు ఐఎఫ్టియు నాయకులు చౌడప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని గర్భవతులు బాలింతలు సున్నా నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్స్ లో అనేక సేవలందిస్తున్న అంగన్వాడీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించడం లేదని నిరంతరం నిత్యవసర సరుకుల ధరలు డీజలు పెట్రోలు, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ ఉన్న వేతనాలు మాత్రం పెరగడం లేదని అన్నారు.అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లకు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనంతో జీవనం గడపడం చాలా కష్టంగా ఉందని అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులను సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ ఇంతవరకు నెరవేర్చలేదని 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యు టీ అమలు చేయాలని తీర్పునిచ్చిన మన రాష్ట్రంలో అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయడం లేదని రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వడం వలన ఒంటరి మహిళలు కుటుంబా ఆదరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత 48 సంవత్సరాల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడం లేదని, ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకు అమలు చేయడం లేదని అన్నారు.అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యూప్ తెచ్చారని ఫోన్లో పనిచేయటం లేదని ఏ ట్రైనింగ్ ఇవ్వడం లేదని ఏజెన్సీ మారుమూల ప్రాంతాలలో నెట్టు సిగ్నల్ ఉండటం లేదని దీనివలన అంగన్వాడీలు మానసిక వత్తులకు గురి అవుతున్నారని అన్నారు.ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా ఆందోళనలు చేసిన ఫలితంగా అధికారులతో చర్చలు జరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని ఈ నేపథ్యంలో డిసెంబర్ 8 నుండి సెంటర్లన్నీ మూసివేసి నిరవధికంగా సమ్మెకు మూడు సంఘాలు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు కార్మిక సంఘాల అనుబంధం అంగన్వాడి యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని అన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇవ్వాలని తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి మన రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్ లని తక్షణమే మెయిన్ సెంటర్ లగా మార్చి మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వేతనంతో కూడిన 50% పెన్షన్ ఇవ్వాలని సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హెల్పర్ల ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించి రాజకీయ జోక్యం అరికట్టాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాల కి పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే రిటైర్మెంట్ వై స్వరూపం సంవత్సరాలకు పెంచాలని వేతనంతో కూడిన మెడికల్ లీవులు సౌకర్యం కల్పించాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరిపడా చేయాలని పెండింగ్లో సెంటర్ అద్దెలు టిఏడిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని ఎఫ్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యువకులను రద్దుచేసి ఒక యూఫ్ ద యూఫ్ ద్వారానే విధులు నిర్వహించే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి ఎం నిర్మలమ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి మద్దులు కే ఎం బి గౌస్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు సిఐటియు జిల్లా కార్యదర్శులు బి బాల వెంకట్ లింగం లక్ష్మణ్ ఐ ఎఫ్ టి యు నాయకులు చౌడప్ప రఫీ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు లలితమ్మ తిరుపలమ్మ, వసుంధర, సునీత, నాగరాణి వెంకటమ్మ ఆదిలక్ష్మి సావిత్రి, భాస్కర్, ప్రతాపు నిరంజన్ తో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు



## గణేష్ నగర్ హౌసింగ్ ప్లాట్లను వైకాపా నాయకులు ఆక్రమించారనడం అవాస్తవం.
## -నెరవాటి సత్యనారాయణ.



ఆంధ్రప్రదేశ్ నంద్యాల నవంబర్ 23:
రాయపూల్పురం గ్రామ పరిదిలోని గణేష్ నగర్ హౌసింగ్ ప్లాట్లను వైకాపా నాయకులు ఆక్రమించారని అనడంలో వాస్తవం లేదని కుబేరా ఎస్టేట్ ట్రేడర్స్ తరుపున నంద్యాలకు చెందిన నెరవాటి సత్యనారాయణ పేర్కొన్నారు. ప్లాట్ల యజమానులకు న్యాయం చేయడం కోసమే తాము చర్యలు చేపట్టామని, నంద్యాల పట్టణం కుబేరా ఎస్టేట్ ట్రేడర్స్ తరుపున నంద్యాలకు చెందిన నెరవాటి సత్యనారాయణ దేశాయి రామారావు వారసులు నుండి 1986లో 11.36 సెంట్ల స్థలాన్ని విక్రయించి ఆ తర్వాత గణేష్ నగర్ ఏర్పాటు చేసి 260 మందికి ప్లాట్లను అమ్మి వారికి రిజిస్టర్ చేయించడం జరిగింది. అయితే ఈ స్థలాన్ని సత్యనారాయణ దౌర్జన్యంగా అక్రమన చేస్తున్నారని ప్రసాద్ రెడ్డి, రామకృష్ణ అనే వ్యక్తులు నెరవాటి సత్యనారాయణ వై ఆరోపణలు చేస్తూ, అలాగే అధికార పార్టీకీ చెందిన వారి ప్రమేయం ఉందని ఆరోపణలు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం పట్టణంలోని జయంతా వెజ్ పల్లో నెరవాటి సత్యనారాయణ, కుబేర ఎస్టేట్కు చెందిన సభ్యులు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.సత్యనారాయణ సంబంధిత వ్యక్తులు మాట్లాడుతూ... టీడీపీకి చెందిన నాయకులు ఎవీ సుబ్బారెడ్డి, ప్రసాదరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి తవుపై అసత్యపు ఆరోపణలు చేయడంమే కాకుండా అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే ప్రమేయం ఉందని రాజకీయం చేయడం సరికాదన్నారు. దేశాయి రామారావు దగ్గర నుండి తాము 11.36 ఎకరాల స్థలాన్ని కొనడం జరిగిందన్నారు. అయితే సదరు వ్యక్తి చనిపోయిన తర్వాత వారు ఆ స్థలాలం తమదేని చెప్పడం నిజంకాదన్నారు. ఈ నేపథ్యంలో వారు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారు తమపై వేసిన కేసులను డిస్మిస్ : చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాండ్ అగ్రికల్చర్ ల్యాండ్అని ప్రసాదొడ్డి, రామకృష్ణలు చెప్పడం నిజం కాదని, తాము గణేష్నగర్ పేరున 260 మందికి ప్లాట్లుగా చేసి ప్రభుత్వ అప్రూవల్తో లేఅవుట్ ప్రకారం అమ్మడం జరిగిందన్నారు. అయితే ప్రసాదొడ్డి, రామకృష్ణ ఆ స్థలం అగ్రికల్చర్ ల్యాండ్ అని చెప్పడంలో ఎటువంటి నిజం లేదన్నారు. అవసరమైతే సరిచూసుకోవచ్చన్నారు. 280 మంది బాధితుల పక్షాన నిలిచి న్యాయం కోసం పోరాటం చేస్తున్నామని, లేఅవుట్ ప్రకారం నిబంధనల మేరకు ప్లాట్లు వేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. న్యాయం ఎటువైపు వచ్చినా తాము శిరసావహిస్తామని, అధికారపార్టీ నాయకులు, ఎమ్మెల్యేనై నిందమోపడం సరికాది ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన గంగిశెట్టి శ్రీధర్, దాల్మిల్ అమీర్, మధు, బైసానిరమేష్, డా. నెరవాటి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## దాదాపు 20 సంవత్సరాలుగా ఆది అరుంధతి "తప్పెట కళాకారుల" తీరనున్న సమస్యలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
దాదాపు 20 సంవత్సరాలుగా ఆది అరుంధతి "తప్పెట కళాకారుల" సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దలు గోపాల్, బాలసుబ్బన్న నిర్వహిస్తున్న కమిటీలలో భాగంగా తప్పెట కళాకారుల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత డిసెంబర్ ఐదవ తేదీన ప్రధామ నందిలో మొట్టమొదటిసారిగా వారి సమస్యలు వారి పింఛన్లు వైద్య సంబంధిత సమస్యలపై చర్చించేందుకు అందరూ నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు సోషల్ వెల్ఫేర్ అధికారులను సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ మానిటర్ సభ్యులు బాయకాటి ప్రహ్లాద తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నంద్యాల లో ఆది అరుంధతి "తప్పెట కళాకారుల" సంక్షేమ సంఘం భవనం కొరకు డిసెంబర్ 5న పునాది పడబోతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కనకరావు, నంద్యాల అధ్యక్షులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్ల రాజారావు మరియు దళిత సంఘ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.ఇందులో దాదాపు 300 కుటుంబాలకు మేలు జరుగుతుందని శాసన సభ్యులు హామీ ఇవ్వడంతో తప్పెట కళా కారుల చర్మకార కళాకారుల సమస్యలపై చర్చించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆది అరుంధతి తప్పెట కళాకారుల జిల్లా విజిలెన్స్,మోనిటరింగ్ సభ్య్ కమిటీ సభ్యులు మరియు సంఘం గౌరవ అధ్యక్షులుబాయికాటిప్రహ్లాద్...పి. దండు బాలసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తప్పెట గోపాల్, మాదిగ కులసంఘం పెద్దలు బాయికాటి నాగేశ్వరరావు (సిండికేట్ బ్యాంకు, అసిస్టెంట్ మేనేజర్ (రిటర్డ్ ) ప్రధాన కార్యదర్శి బి. జోజప్ప, పరిమిద్దల మధు, సహాయ కార్యదర్శి లక్ష్మయ్య, కే. నగేష్, కోశాధికారి బర్కశీను, జిల్లెల విజయభాస్కర్, శ్రీను,జానకిరామ్,బుజ్జి ,తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి తోనే అభి వృద్ధి అంటున్న కార్తిక్




కోరుట్ల నియోజకవర్గ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి పూదరి నిశాంత్ కార్తికేయ ప్రెస్ మీట్ లో ముఖ్యంగా ఓ శాససభ్యునికి వచ్చే దాదాపు ఆరు కోట్ల రూపాయలతో నేను నా కోరుట్ల నియోకవర్గస్థాయిలో విద్య. వైద్య. క్రీడా. గ్రామానికి ఓ అంబులెన్స్ కార్పోరేట్ వైద్య శాలల వల్ల అంగీకారం చేసి ఏర్పాటు. ప్రస్తుతం గుండే జబ్బు వల్ల 3 గంటల వరకు విముక్తి కల్పించే ప్రక్రియకు పూర్తి ఇస్తయిలో అందుబాటు లో తెస్తాను అని ప్రకటించారు.దీని వల్ల మన సామాన్య కుటుంబ సభ్యులు ఉన్నత దిశలో ముందుకు కొనసాగుతారు . నిర్మాణ రంగంలో కాంట్రాక్టుల విషయంలో కూడా ఇస్తనికులకే ప్రాధాన్యత కావున నాకు ఓ సారి అవకాశం కల్పించు తారు అనీ అషిచుతున్న కావున దీవించు తారు అని మనసారా కోరుకుంటున్నాను అని తెల్పారు జగిత్యాల జిల్లా ప్రతి నిధి ముసవ్విర్

## ఫిషింగ్ బోట్ల యజమానులకు పరిహారం పంపిణీ..

. విశాఖ:
ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న ఫిషింగ్ బోట్ల యజమానులకు పరిహారం పంపిణీ.. 49 బోట్లకు రూ.7.11 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించిన ప్రభుత్వం.. మత్స్యకారులకు పరిహారం పంపిణీ చేసిన మంత్రులు సీదిరి అప్పలరాజు, అమర్నాథ్, పాల్గొన్న వైవీ సుబ్బారెడ్డి, మోపిదేవి వెంకట రమణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు.



## వ్యాసరచన పరీక్షలో పాల్గొన్న అప్పరి ప్రైమరీ స్కూల్ యం.ఎస్. నగర్, విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23: నంద్యాల ప్రభ న్యూస్
భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ అప్పరీ ప్రైమరీ స్కూలు విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు హెడ్మాస్టర్ పి శ్రీ జయంతి గారి ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాక 12 మంది ఉత్తీర్ణత స్థానంలో సాధించారు ధనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలి ఎంతో మంది విద్యార్థులకు ఇలాగే చదువుకునే వారికి భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ విద్యార్థుల పట్ల ముందు చూపు వారికి కావాల్సిన విద్య విధానానికి తోడుంటామని రవికాంత్ బాబు మాట్లాడారు ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన,అభిమన్యు వెంకటేశ్వర్లు వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష ,డాక్టర్ మారుడిపూడి సత్తిబాబు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెడ్ మాస్టర్ సుగుణమ్మ , ఉపాధ్యాయులు రవితేజ ,ఈశ్వర్ రెడ్డి ,షబానా ,మౌనిక, నిర్మల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ కి ఏఐటీయూసీ ఆర్థికసహాయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
నంద్యాల టు పాణ్యం ఆటో స్టాండ్ లో ఉండే ఆటో డ్రైవర్ ప్రవీణ్ కుమార్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ నుంచి వచ్చి అనారోగ్యంతో బాధపడుతుంటే కుటుంబం గడవక చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే ఆ కుటుంబానికి స్థానిక ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగినది . శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ రంగంలో ఉన్న కార్మికుల కైనా ఏఐటియుసి ముందుండి పోరాడుతుందని ,వారికి ఏ విధమైన అవసరం వచ్చినా కూడా సహాయం చేస్తుందని ,వారికి ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో నంద్యాల టు పాణ్యం స్టాండ్ కార్యదర్శి ఎం రమేష్ మరియు ఇమ్మానియేల్, కోటేశ్వరరావు, శంకర్ ,మహబాషా తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# వైసిపిది నయవంచక బస్సు యాత్ర. -మాజీ ఎమ్మెల్యే బుడ్డా.

### - సామాజిక సాధికార బస్సు యాత్ర పై మండిపడ్డ శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,

### - దళిత, గిరిజన, బిసి మరియు మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం చేసిన ఘనత జగన్ దే.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు నవంబర్ 23 :
సామాజిక న్యాయానికి గొంతు కోసి.. ఇప్పుడు నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ వైసీపీ తలపెట్టిన సామాజిక బస్సుయాత్ర ఒక నయవంచన అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గురువారం ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అంబేడ్కర్ విదేశీ విద్యలో ఆ మహనీయుని పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మగౌరవాన్ని జగన్‌రెడ్డి దెబ్బ తీశాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు కల్పించే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను నీరుగార్చారన్నారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. వారి కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను తుంగలో తొక్కారని, అటువంటి వారు సామాజిక న్యాయం పేరుతో బస్సు యాత్ర చేపట్టడం నయవంచన కాక మరేమిటని ప్రశ్నించారు. నాసిరకం మద్యంతో శ్రమజీవులు, బడుగుల జీవితాలను నాశనం చేశారని, 30వేల మంది ప్రాణాలు తీసి ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. చంద్రన్న బీమా నీరుగార్చి 30 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికుల భద్రతను దెబ్బతీశారని, ఇసుక, సిమెంటు రేట్లను పెంచి భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని పోగొట్టారని మండిపడ్డారు. యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా వారి జీవితాలను అతలాకుతలం చేసిన ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. కాఫీతోటల పెంపకం చేయాల్సిన ఏజెన్సీని గంజాయి వనంగా మార్చేసి గిరిజనులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. రిజర్వేషన్‌లో 10శాతం కోత విధించి బీసీలకు రాజ్యాంగ పదవులు రాకుండా చేసిన ఘనత జగన్‌రెడ్డిదే అని విమర్శించారు. ఈ నాలుగేళ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మండిప్డారు. అమరావతిలో అంబేడ్కర్ స్మృతివనం, బాబు జగజ్జీవన్‌రామ్ స్మృతివనాలను ధ్వంసం చేశారని, దళిత ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, బిసి మంత్రి విశ్వరూప్‌లను కింద కూర్చోబెట్టి, ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారని, బీసీ మంత్రి వేణుగోపాలకృష్ణను వైవీ సుబ్బారెడ్డి ముందు మోకాలి దండ వేయించారని, పుంగనూరులో ఉత్తరాంధ్ర



బీసీలను చొక్కాలు విప్పించి కొట్టారని, మరి ఎటువంటి సామాజిక న్యాయం కోసం ఈ బస్సుయాత్రను తలపెట్టారో ఆ దేవునికే తెలియాలన్నారు. ప్రజలను ఇంకా ఎంతోకాలం మోసం చేయలేరని, వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయన్నారు.

# రైల్వే ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
భారతీయ రైల్వేలను ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకిస్తూ గురువారం నంద్యాల రైల్వే స్టేషన్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు కెఎండి గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం ఏ నాగరాజు లో మాట్లాడుతూ ఈ దేశానికి గుండెకాయ లాంటి రైల్వే రంగాన్ని ప్రైవేటుపరం చేయడం అంటే ఆదాని అంబానికి దోచిపెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. లక్షల కోట్ల లాభాల్లో నడుస్తున్న రైల్వేలను ప్రైవేటు పరం చేయడానికి ఎందుకు అంత దూకుడుగా బిజెపి ప్రభుత్వం ముందుకు వస్తుందో ప్రజలు గమనించాలని, ముక్కలు ముక్కలుగా విభజించి కార్పొరేట్లకు అనుగుణంగా ప్రైవేటీకరణ చేయడం సామాన్య ప్రజానీకానికి తీరని నష్టం కలుగుతుందని అన్నారు. 2014లో తొలిసారిగా ఎన్నికైన వెంటనే మోడీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం ప్రయాణికుల చార్జీలను, రవాణా చార్జీలను పెంచడం నిర్ణయం చేసిందని తద్వారా సామాన్య ప్రయాణికుల చార్జీలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసింది న్నారు. రైల్వేలను ప్రవేట్ వ్యక్తులకు,సంస్థలకు అప్పగిస్తే నిర్వహణ సామర్థ్యం పెరుగుతుందని మోడీ యొక్క తెలివి తక్కువ విధానమని వారన్నారు. ప్రైవేట్పరం చేయడం వలన రైల్వే భద్రత పెరుగుతున్న వాదన అసంబద్ధమని దేశంలోనే ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్నో చోట్ల ప్రతి సంవత్సరం వందల కొద్ది పారిశ్రామిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉద్యోగుల సంక్షేమం భద్రత విషయంలో డబ్బు మిగిలిచుకునే విధానం వలన ఇవన్నీ జరుగుతున్నాయని వారన్నారు. భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో 20వేల మంది మరణించడం, ఎంతోమంది జీవితాంతం నయం కానీ వ్యాధుల బారిన పడడం,కొన్ని సంవత్సరాల క్రితం విశాఖపట్నంలోని దక్షిణ కొరియా ఎల్.జి పాలిమర్స్ ఘటనలో 12 మంది దుర్మరణం పాలవగా 1000 మంది కార్మికులు అనారోగ్యం పాలయ్యారని ప్రైవేటు యాజమాన్యాల నిర్లక్ష్యం వైఖరికి ఈ రెండు సంఘటనలు ఉదాహరణలు అని వారన్నారు. రైల్వేలను ప్రైవేటీకరించడం వలన రైల్వే భద్రత పెరుగుతుందని ప్రచారం చేయడం కేవలం ప్రజానీకాన్ని వంచించడమే ఇటీవల ఒరిస్సాలోని బాలసోర్ లో జరిగిన ఘోర రైలు ప్రమాదం దేనికి తార్కాణం అని వారన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాన్ని ఆపకుంటే దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు మాట్లాడుతూ రైల్వే ప్రైవేటీకరణను కార్మికులు ఉద్యోగులు ప్రజలు వ్యతిరేకించి ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు వి , బాల వెంకట్, పి వెంకట లింగం, సిఐటియు ఉపాధ్యక్షులు ఎం నిర్మలమ్మ, శోభారాణి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, సిఐటియు నాయకులు భాస్కర్ డివైఎఫ్ఐ నాయకులు శివ లతోపాటు సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం జగన్ హయాంలోనే సంక్షేమం, సామాజిక సాధికారత.

### -డిప్యూటీ సీఎం అంజాద్ బాషా




ఆంధ్ర ప్రగతి కడప నవంబర్ 23:
76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సామాజిక సాధికారతను నినాదంగా కాకుండా, ఒక విధానంగా మార్చేసిన గ్రేట్ ముఖ్యమంత్రి మన జగన్‌మోహన్‌రెడ్డి. పేదలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, సంక్షేమంలో అగ్రపీఠం ...సీఎం వైఎస్ జగన్ సర్కార్‌లోనే దక్కింది. మునుపెన్నడూ లేని చరిత్రను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాధించింది. అణగారిన వర్గాలను సొంతం చేసుకొని, వారి ఉన్నతికి విశేషంగా కృషి చేస్తోంది. ఈ కడప గడ్డపై రెండుసార్లు ఎమ్మెల్యేను చేయడమే కాదు, మంత్రి వర్గంలో అవకాశం కల్పించారు ముఖ్యమంత్రి. అక్కడితో ఆగలేదు. నాకు ఏకంగా ఉపముఖ్యమంత్రి పదవి కూడా ఇచ్చి స్థాయిపెంచారు జగనన్న. చంద్రబాబు హయాంలో ఒక్క మైనార్టీ సోదరుడికి అధికార పదవుల్లో అవకాశం లేదు. కానీ జగనన్న హయాంలో మైనార్టీలకు అటు శాసనసభ, శాసనమండలి, కార్పొరేషన్లలో పదవులు వచ్చాయి. నమ్మించి మోసం చెయ్యడం చంద్రబాబు నైజం. నమ్మినవారికోసం ఎంతదూరమైన వెళ్లడం జగనన్న నైజం. ఎస్సీలను, ఎస్టీలను, బీసీలను, మైనార్టీలను అవమానించిన చరిత్ర చంద్రబాబుది. గతంలో కేవలం మాటలకే పరిమితమైన సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపెట్టింది జగనన్న ప్రభుత్వమే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఉన్నత స్థాయే లక్ష్యంగా పనిచేస్తోంది జగనన్న గవర్నమెంట్. కడప జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి వివిధ పథకాల ద్వారా రూ. 7,984.48 కోట్లు అందించారు జగనన్న. అందులో ఎస్సీలకు రూ. 2000.92 కోట్లు, ఎస్టీలకు రూ. 212.47 కోట్లు, మైనార్టీలకు రూ. 508 కోట్లు అందాయి. కడప నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయంటే..అది మనపై జగనన్నకు ఉన్న ప్రేమకు నిదర్శనం. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, ప్రభుత్వాన్ని నడుపుతున్న జగనన్నకు మనమంతా అండగా ఉందాం.

# జోరు వానలోసైతం కొనసాగుతున్న పులిమామిడి రాజు ప్రచారం...

సంగారెడ్డి నవంబర్ 23
ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గం, సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పెట్, గౌడీచర్ల గ్రామాలలో జోరు వానను సైతం లెక్కచేయకుండా గడపగడప ప్రచారం నిర్వహిస్తున్న సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు ,గతంలొ గెలిచిన ఇద్దరూ నాయకులు నియోజవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, గ్రామాల్లో రోడ్లు మురుగు నీటి కాలువల పరిస్థితి అద్వానంగా ఉందని, ఇద్దరూ ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి ఓట్లు అడగడం గెలవడం ,అందుబాటులో లేకపోవడం, జరుగుతుందని, కాబట్టి ఈసారి నిరంతరం అందుబాటులో నన్ను కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించగలరని, కోరుతూ దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీని గెలిపించాలని, నియోజవర్గ అభివృద్ధి కొరకు తాను శాయశక్తుల పని చేస్తానని, హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండాపూర్ జగన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట, చంద్ర శేఖర్ , మెదక్ పార్లమెంటు సభ్యులు కోవూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు రవి శంకర్, కౌన్సిలర్ మాణిక్ రావు, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, సదాశివపట మండల అధ్యక్షులు అంబదాస్,జనసేన నాయకులు సాకేత్, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, మోహన్ రెడ్డి, మోగులయ్య, విజయ్ , వెంకన్న, అశోక్ , నాయకులు శ్రావణ్, గోవర్ధన్ , హన్మంతు, బంటు రవి, బల్లెం సతీష్ , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అజయ్, సీనియర్ నాయకులు పోల వెంకట్, ఓ బీ సి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిథి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సారా కృష్ణ, గీతా సెల్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ , , కొండాపూర్ మండల అధ్యక్షులు సాయి కుమార్ , కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానవతా దృక్పథంతో వెన్నెముక బాధితుడికి ఆర్థిక సహాయం

చేర్యాల)బీసిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మొండిచింత కాలనీలో నివసిస్తున్న తుమ్మలపల్లి అనిల్ యువకుడు గత ఐదు సంవత్సరాల కింద కార్ డ్రైవ్ చేస్తుండగా ఎదురుగా లారీ ఢీ కొట్టి ఆక్సిడెంట్ లో వెన్నుముకకు దెబ్బ తగిలి ఛాతి భాగం నుండి కింది వరకు స్పర్శ కోల్పోయాడు. ట్రీట్మెంట్ కు డబ్బులు లేక ఎవరు కూడా ఆర్థిక సాయం చేయకపోవడంతో మంచానికే పరిమితమైన ఆ యువకుడి పరిస్థితిని తెలుసుకున్న ఆర్థిక చేయూత గ్రూపు అధ్యక్షులు వట్టిపల్లి రమేష్ ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులంతా కలిసి బాధితుడి పూర్తి విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ట్రీట్మెంట్ ఖర్చులకు 5500 రూ మానవత్వంతో ఆర్థిక సాయం చేశారు. ఇందులో ఇప్పకాయల పవన్ , అయిత శంకర్, భూమిగారి రాజేష్, సహాయం చేశారు. సహాయం పొందిన తుమ్మలపల్లి అనిల్ వారికి ధన్యవాదాలు తెలిపాడు.

# సొంతగూటికి చేరిన హాగిర్గ కే సర్పంచ్ మనోహర్:



(నారాయణఖేడ్ మండలంకి చెందిన హగిరిగా కే గ్రామ సర్పంచ్ మనోహర్ గురువారం కాంగ్రెస్ లో చేరగా తిరిగి డా పట్లోల సంజీవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమం రమేష్ చౌహన్ ఎంపీపీ నారాయణ ఖేడ్ రాజేష్ సర్పంచ్ పీర్ల తండా తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు



(నారాయణఖేడ్
నియోజకవర్గం సిర్గపూర్ మడలం లోని కాజపూర్ గ్రామ బి ఆర్ ఎస్ మాజీ మండల యువజన సంఘం అధ్యక్షుడు కుర్మా సంఘం సిర్గపురు మండల అద్యక్షులు హన్మండ్లు అధ్వర్యంలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 200 మందితో మాజీ ఎంపీ, సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి . పట్లోల్ల. సంజీవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి రావడం జరగింది. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు రమేష్, పండరి, హోన్మండ్లు,జైపాల్, పండరి,రమేష్, నరేందర్, నాందేవ్, జనార్ధన్,వల్ల,రమేష్, గైని,సాయిలు, తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరినారు వారికి పట్లోల్ల,సంజీవ రెడ్డి మీకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని ఏ అవసరం వచ్చినా మ ఇల్లు తలుపులు మి కోసం తెరిచే ఉంటాయి అని వారికి హామీ ఇచ్చారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు



(సిర్గాపూర్ ౽
నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గపూర్ మడలం లోని గరిడేగం గ్రామ మాజీ సర్పంచ్ పండరి నాథ్ రావు పాటిల్. మాజీ సర్పంచ్ పండరి రావు మూడవ వార్డ్ సభ్యులు మాష్ణాజి రావు. మారుతి గౌండ. గాజుగొండ కొండ సంజు . సుభాష్ రావు. మాధవరావు. విట్టల్ రావు వంద మంది కార్యకర్తలు మందితో సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి. పట్లోల్ల. సంజీవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి రావడం జరగింది కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ చంటి క్రాంతి కిరణ్

(రాయికోడ్
ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం జడ్పిటిసి సింగీతం గ్రామానికి చెందిన మల్లికార్జున పటేల్ కుమారుని వివాహం జహీరాబాద్ లోని ఓ కన్వెన్షన్ హాల్లో జరిగింది ఈ యొక్క వివాహానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్, మరియు తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి,బాలయ్య హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల యువనాయకులు ప్రశాంత్ పాటిల్,సర్పంచ్ సంతోష్ పాటిల్,తదితరులు పాల్గొన్నారు.

